సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# వ్యవసాయ రంగానికి ఋణం - ఉచిత అనుషంగిక (కొల్లేటరల్) వ్యవసాయ రుణాలు

ఆర్ బి ఐ/2018-19/118
ఎఫ్ఐడిడి.సిఓ.ఎఫ్ఎస్ డి.బిసి.సంఖ్య13/05.05.010/2018-19 ఫిబ్రవరి 07, 2019

అధ్యక్షుడు/నిర్వాహక సంచాలకుడు/ముఖ్య కార్యనిర్వహణ అధికారి
అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు
(ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మరియు చిన్న ఆర్థిక బ్యాంకులతో సహా)

మేడమ్/సర్,

వ్యవసాయ రంగానికి ఋణం - ఉచిత అనుషంగిక **(**కొల్లేటరల్**)** వ్యవసాయ రుణాలు

ఫిబ్రవరి 7, 2019 న విడుదలైన 2018-19 సంవత్సర ఆరవ రెండు-నెలలవారీ ద్రవ్య విధాన అభివృద్ధి మరియు నియంత్రణ విధానాల ప్రకటన యొక్క 13 వ పేరాను చూడండి.

2. ఈ సందర్భంలో, పైన ఉదహరించిన అంశంపై జూన్ 18, 2010 నాటి మా సర్క్యులర్ ఆర్ పి సి డి. పిఎల్ఎఫ్ఎస్. బిసి. సంఖ్య 85/05.04.02/2009-10 ను చూడండి.

3. 2010 సంవత్సరం నుండి, మొత్తం ద్రవ్యోల్బణం మరియు వ్యవసాయ సంబంధిత వ్యయం పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, ఉచిత అనుషంగిక వ్యవసాయ రుణాల పరిమితిని ప్రస్తుతమున్న ₹ 1 లక్ష నుండి ₹ 1.6 లక్షలకు పెంచాలని నిర్ణయించడమైనది. దీని ప్రకారం, వ్యవసాయ రుణాల మార్జిన్ అవసరాలను బ్యాంకులు ₹ 1.6 లక్షల వరకు వదులుకోవచ్చు.

4. ఈ రుణాల లోని మార్పుకు తగిన ప్రచారం ఇవ్వాలని మరియు మీ నియంత్రణ కార్యాలయాలు/శాఖల ద్వారా, తక్షణమే అమలుకు నిర్దేశించాలని అభ్యర్థించమైనది.

5. దయచేసి ప్రాప్తిని తెలియజేయండి.

**మీ విధేయులు,**

**(సోనాలి సేన్ గుప్తా)**
**చీఫ్ జనరల్ మేనేజర్**